నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మణికొండ, మార్చి 26 : ఇబ్రహీంబాగ్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు ఉదయం 10 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ మణికంఠ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులో భాగంగా పలు ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని అందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్ఆర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, పాషా కాలనీ, అలిజాపూర్, ఈవీవీ కాలనీ, షేర్ ఫీల్డ్ కాలనీ కోహినూర్ కాలనీల్లో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

అదేవిధంగా నార్సింగ్ మార్కెట్ యార్డు సబ్ స్టేషన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ, నార్సింగి హైట్స్, క్యూబా కాలనీ, కస్వా కాలనీ, మంచిరేవుల గ్రామం, మంత్రి విల్లాస్, గ్రీన్ ల్యాండ్, జైహింద్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించాలని మణికంఠ తెలిపారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

మార్కండేయనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో కిషోర బాలికలకు పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 26: పౌష్టికాహారం తీసుకున్నప్పుడే విద్యార్థినులు బలంగా ఉంటారని అంగన్‌వాడీ బునియాద్ సంస్థ వలంటరీ సతీష్‌కుమార్ అన్నారు. మార్కండేయనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్, బునియాద్ సంస్థ ఆధ్వర్యంలో 11–18 సంవత్సరాల వయస్సు గల కిశోర బాలికలకు రక్తహీనత తగ్గించడానికి పౌష్టికాహార పదార్థాలు విటమిన్, మినరల్, న్యూట్రిషన్ పౌడర్ ఇతర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందించాలనే లక్ష్యంతో తమ సంస్థ పని చేస్తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్య, ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహార సహాయ కార్యక్రమాలను బలపరిచే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రత్న తదితరులు పాల్గొన్నారు.

బాబుల్‌రెడ్డినగర్‌లో ..బాధలు

బాబుల్‌రెడ్డి నగర్ కాలనీలో దుర్గంధ భరితంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ

బాబుల్‌రెడ్డినగర్‌లో..డ్రైనేజీ సమస్య

అటువైపు కన్నెత్తి చూడని అధికారులు

ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో బస్తీలు, కాలనీల్లో డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారిపోతున్నాయి. గోతులమయంగా రోడ్లు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీలతో బస్తీలు పూర్తిగా దుర్గంధ భరితంగా తయ్యారయ్యాయి. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లో సమస్యలు రోజు రోజుకు జఠిలమవుతున్నాయి. వీటిని పట్టించుకునేవారు లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు...

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరించకపోవడంతో డ్రైనేజీలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని డ్రైనేజీ రోడ్లపై వరద ప్రవహిస్తున్నది.పైగా డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు సైతం సరిగ్గా లేకపోవడంతో సమస్య మరింత దారుణంగా తయారైంది. ఇండ్ల ముందు పారుతున్న డ్రైనేజీ కారణంగా ప్రజలు ఇళ్లల్లో ఉండలేని పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, సంబంధిత ప్రజాప్రతినిధులు పట్టించుకోని డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని సానికులు కోరుతున్నారు.

– మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 26:

రోడ్డు వేశారు.. వ్యర్థాలను వదిలేశారు

వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10 బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రి వెనకాల ఇటీవల జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కొత్తగా రోడ్ల నిర్మాణం పూర్తిచేశారు. అయితే వారాలు గడిచినా నిర్మాణ వ్యర్థాలను తొలగించకపోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్లపక్కనే గుట్టలుగా వ్యర్థాలు వేయడంతో చెత్తాచెదారం కూడా అక్కడే పారబోస్తున్నారు. దీంతో విపరీతమైన దుర్గంధం వెదజల్లుతోంది. రోడ్డుపనులు పూర్తయిన వెంటనే వ్యర్థాలు తొలగించాల్సిన కాంట్రాక్టర్, పర్యవేక్షణ చేయాల్సిన జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇటీవల స్థానికులు జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సైతం ఫిర్యాదు చేశారు.

– బంజారాహిల్స్,మార్చి 26:

మాజీ ఎంపీ ధర్మభిక్షం పోరాటం స్ఫూర్తిదాయకం

హిమాయత్ నగర్ , మార్చి 26: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం సమాజానికి అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. ధర్మభిక్షం 14వ వర్ధంతి సందర్భంగా బుధవారం హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ధర్మభిక్షం చిత్ర పటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ భిక్షం చిన్ననాటి నుంచే ఉద్యమ బాటపట్టి అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించారని గుర్తు చేశారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ధర్మభిక్షం క్రియా శీలక పాత్ర పోషించారని, మనిషిని మనిషిగా గుర్తించి, గౌరవించడంలో ఆదర్శప్రాయులని కొనియాడారు. ధర్మభిక్షం చరిత్ర, చేసిన త్యాగాలను నేటి తరానికి తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్య క్రమంలో అఖిల భారత గీత పనివారల సంఘం జాతీయ అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సాయిలుగౌడ్, సీపీఐ నేతలు రత్నాకర్, ఆర్. అంజయ్య నాయక్,మారుపాక అనిల్‌కుమార్, పుట్ట లక్ష్మణ్, మర్రి శ్రీమాన్, అంజయ్య, దశరథ, జయచంద్ర, హరీశ్ పాల్గొన్నారు.

హిమాయత్ నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

అమీర్‌పేట్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

జోరుగా క్రికెట్ బెట్టింగ్‌లు

ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు

వెంగళరావునగర్, మార్చి 26 : క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ముగ్గురిని ఎస్ఆర్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. అమీర్‌పేట్‌లో ఓ హోటల్ వద్ద ఆన్ లైన్ ద్వారా బెట్టింగ్‌కు పాల్పడుతున్నారని సమాచారం అందుకున్న వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి.. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం మంగళవారం రాత్రి అమీర్‌పేట్ సత్యం థియేటర్ ఎదురుగా ఉన్న అమోఘ హోటల్ వద్ద ముగ్గురు వ్యక్తులు బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారని పశ్చిమ మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది.గుజరాత్‌లో జరిగే ఐపీఎల్– 2025 మ్యాచ్‌లకు బేగంపేట్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ నజీర్ (21), అబ్దుల్ నయీమ్ (22), బోరబండకు చెందిన ఎం. తాహిర్ (25) బెట్టింగ్ నిర్వహిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు.

నిందితుల వద్ద ఉన్న సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు తదుపరి దర్యాప్తు కోసం ఎస్.ఆర్.నగర్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు ఎస్.ఆర్.నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రూ.3.28 కోట్ల ఆస్తిపన్ను వసూలు

జూబ్లీహిల్స్,మార్చి 26: మరో ఐదు రోజుల్లో ఈ ఏడాది (2024–25) ఆర్థిక సంవత్సరం ముగియనుండడంతో ఆస్తిపన్ను వసూలులో జీహెచ్ఎంసీ అధికారులు వేగం పెంచారు. యూసుఫ్‌గూడ సర్కిల్ అధికారులు ఎర్రగడ్డలోని నేషనల్ రీసెర్చ్ ఆఫ్ యునాని మెడిసిన్ నుంచి రూ.3.28 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేశారు. బుధవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా, ఏఎంసీ కమల్‌తో కలిసి సంబంధిత అధికారుల నుంచి చెక్కును స్వీకరించారు. కాగా 2007 నుంచి బకాయి ఉన్న ఆస్తిపన్నును వన్ టైమ్ సెటిల్ మెంట్ స్కీమ్‌లో భాగంగా వసూలు చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. మార్చి 31లోపు ఓటీఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి ఆస్తిపన్ను చెక్కును అందజేస్తున్న నేషనల్ రీసెర్చ్ ఆఫ్ యునాని మెడిసిన్ అధికారులు

రజకుల సంక్షేమాన్ని విస్మరించారు

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

ఖైరతాబాద్, మార్చి 26 : రజకుల సంక్షేమాన్ని పాలక ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు గంపల శ్రీనివాస్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం రజకుల గురించి పట్టంచుకున్న దాఖలాలు లేవన్నారు. రజకుల ఫెడరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో వెంకన్న, కొదురుపాక పోశం, శ్రీకాంత్, శివ, శేఖర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గ విస్తరణలో గిరిజనులకు అవకాశం ఇవ్వండి

సమావేశంలో మాట్లాడుతున్న శరత్ నాయక్

ఖైరతాబాద్, మార్చి 26 : రాష్ట్రంలో త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో గిరిజన సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షలకు పైగా లంబాడీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో సరైన ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు ఉన్నందున 3 వేలకు పైగా గిరిజన గ్రామపంచాయతీలో లంబాడీలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. డిప్యూటీ స్పీకర్ లాంటి పదవులు ఇచ్చి చేతులు దులుపుకుందామనుకుంటే ఒప్పుకోమని, మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నరేందర్ పవర్, సుబ్బు నాయక్, రమేష్ రాథోడ్, నందు, హనుమంతు, సతీష్, వినోద్ పాల్గొన్నారు.

పాడి పశువుల పెంపకం లాభదాయకం

సమావేశంలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ శరత్‌చంద్ర

వ్యవసాయ యూనివర్సిటీ,(హైదరాబాద్) మార్చి 26 :తెలంగాణలో పాడి పశువుల పెంపకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో అనేక లాభాలు ఉన్నాయని, పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్‌చంద్ర అన్నారు. బుధవారం హైదరాబాద్ రాజేంద్రనగర్ పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం , వైద్య విస్తరణ విభాగం పశు వైద్య కళాశాల ఆధ్వర్యంలో పాడి పశువుల రంగంలో ఐసీఆర్ ,పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం రూపొందించిన వివిధ ఆవిష్కరణలపై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనేక తరాలుగా పశువుల పెంపకం రైతుకు అండగా ఉండేదని, అధిక శాతం రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో ,ప్రధానంగా పశు పెంపకం ఉండేదని ఆయన గుర్తు చేశారు. రాను రాను అది తగ్గిపోవడంతో పాటు ఇతర వ్యాపార రంగాల వైపు పల్లె వాసులుఆసక్తి చూపారాణి ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ డాక్టర్ ఉదయ్‌కుమార్, పరిశోధన సంచాలకులు డాక్టర్ సీహెచ్ హరికృష్ణ,విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్, పశువైద్య కళాశాల అసోసియేట్స్ డాక్టర్ మాధురి,సమన్వయకర్త డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ,వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

రక్తదానం ప్రాణదానంతో సమానమని వినియోగదారుల ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి. రవి శేఖర్ రెడ్డి అన్నారు. పంజాగుట్ట నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న గుండె వ్యాధిగ్రస్థురాలు సంధ్యకు అత్యవసరంగా ఓ పాజిటివ్ గ్రూప్ రక్తం దొరక్క ఇబ్బందులు పడుతున్న విషయం సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుని బుధవారం రక్తదానం చేశారు. అనంతరం డాక్టర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డిని నిమ్స్ డాక్టర్ రఫత్ అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. – వెంగళరావునగర్

నిమ్స్‌ను సందర్శించిన జిప్మార్ ఆస్పత్రి ప్రతినిధి బృందం

పాండిచేరి జిప్మార్ ఆస్పత్రి డైటిక్స్ విభాగం ఇన్‌చార్జి ప్రొఫెసర్ లత చతర్వేదుల బృందం బుధవారం నిమ్స్ దవాఖానను సందర్శించారు. నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప, డీన్ ప్రొఫెసర్ లీజా రాజశేఖర్, నిమ్స్ డైటీషియన్ శాలినితో కలిసి ఆస్పత్రిలోని వంటశాలను సందర్శించారు. ఆరోగ్యశ్రీ రోగులకు అందుతున్న భోజన సదుపాయాలు, డైట్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. – ఖైరతాబాద్

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

హిమాయత్‌నగర్ , మార్చి 26: రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ స్కీంలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హిమాయత్ నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డితో కలిసి నరసింహా మాట్లాడారు. మిషన్ భగీరథ స్కీంలో సుమారు 17 వేల మంది కార్మికులు ఏండ్ల తరబడి పనిచేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సంస్థలో పంపు ఆపరేటర్లు, లైన్‌మెన్లు , హెల్పర్స్, ఎలక్ట్రీషియన్లు,పిట్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్లు, వాచ్‌మెన్లు , స్వీపర్లు అతి తక్కువ వేతనాలు తీసుకుంటూ పనిచేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్మికులకు కనీస వేతనాలు అందక పోవడంతో పాటు సకాలంలో జీతాలు సైతం వారికి అందడంలేదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ నేతలు ఎం. రఘు, శేఖర్, సత్యనారాయణ, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, ఎండీ. జానీ, ఎస్.రాంప్రసాద్, పాషా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్ లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నరసింహ

ఘనంగా ఇఫ్తార్ విందు

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 లోని రెనోవా ఎన్ఐజీఎల్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి తో పాటు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. – బంజారాహిల్స్, మార్చి 26:

వచ్చే నెలలో శంషాబాద్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భవన నిర్మాణ సంఘం మహాసభల ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు, తదితరులు

శంషాబాద్ రూరల్, మార్చి 26: ఏప్రిల్ 21,22 తేదీల్లో శంషాబాద్ పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు మహాసభల ఆహ్వాన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు తెలిపారు. బుధవారం శంషాబాద్ పట్టణంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల 21,22 తేదీల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు సమస్యలపై మహాసభలలో చర్చించి వాటి పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాలలో లక్షలాది మంది కార్మికులు పని చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, మండల కార్యదర్శి నర్రగిరి, అన్నెపు ప్రభు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో నిర్వహించిన ఎంబీఏ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే ..సమస్యలు

మైలార్‌దేవ్‌పల్లి: అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమస్యలు కుప్పలుతెప్పలుగా పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం బాబుల్‌రెడ్డినగర్‌లో స్థానికు విజ్ఞప్తి మేరకు జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రజలకు ఈ దుస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసంపూర్ణ పనుల వల్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని ఇవి మీ కంటికి కనిపించడం లేదా అని నిలదీశారు. ఈ పర్యటనలో ఏఈ నర్సింహా మూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ హరీశ్, జలమండలి అధికారి లోక్‌నాథ్, రమేష్‌రెడ్డి, సెంట్రింగ్ శంకర్ న్నారు.

రోడ్డు డివైడర్ పనులు త్వరగా పూర్తి చేయాలి...

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మార్కండేయనగర్ ప్రధాన రహదారిపై జరుగుతున్న డివైడర్ పనులను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నర్సింహామూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ హరీష్, రమేష్‌రెడ్డి, సెంట్రింగ్ శంకర్, మధుసూదన్, రావుల భాస్కర్, శంకర్‌రెడ్డి, తలారి చిన్న, రమణగుప్తా, అనిల్‌రెడ్డి, కురుమూర్తి, మురళీ, గోపాల్‌నాయక్, చెన్నమ్మ, మల్లేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై జరుగుతున్న రోడ్డు డివైడర్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు

అతిథి అధ్యాపకుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావన

హిమాయత్ నగర్ , మార్చి 26: రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లలో విధులు నిర్వహించే అతిథి అధ్యాపకుల సమస్యలను ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు తెలంగాణ రాష్ట్ర డిగ్రీ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు గడ్డం ఆదాం బుధవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.గత ఏడాది కాలంగా అతిథి అధ్యాపకులకు వేతనాలు అందక పోవడం, ఉద్యోగ భద్రతపై ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అతిథి అధ్యాపకులకు ఇచ్చిన హామీలు అమ లు చేసి, న్యాయ బద్ధమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారు.

ఓరియంటల్ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఓరియంటల్ లాంగ్వేజెస్ కోర్సుల (ఓఎల్సీసీ, పీడీసీ, బీఏ లాంగ్వేజెస్, ఎంఏ లాంగ్వేజెస్) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల వార్షిక పరీక్షలను వచ్చే నెల 17 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that Mr. Nalla Srinivas, S/o. Late Nalla Narasimha is proposing to mortgage the below mentioned property to avail a loan facility from my client M/s. Yes Bank Ltd. having its Office at Begumpet, Hyderabad. That the said mortgager states that, the original link document pertaining to the property bearing Registered Sale Deed No. 410/1969, Dated 12-02-1969 was misplaced by him and the Original of the same is not available for custody of the Bank. It is further represented that, the schedule property is not subjected to any encumbrances, mortgages, third party claims (or) private sales, etc. This notice is caused calling for any claims, objections whatsoever based on the said lost documents. In the event of any such claim/objection etc., they may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage, treating that no claims, objections or disputes on the said property. The claims thereafter if any, shall not be entertained.

SCHEDULE OF PROPERTY

All that the Municipal No. 7-1-504 (Old), 7-1-506/I (New), (PTIN No.1100705457), admeasuring 58.77 Sq.yards or 49.326 Sq.mtrs., consisting of Ground Floor measuring 528.93 Sq.feet in first Floor measuring 528.93 Sq.feet and Second Floor measuring 100.00 Sq.feet with A.C.C. one Room, situated at Kummar Basthi, Ameerpet, Hyderabad and bounded by: North: Road, South: Open Plot No. B of H.No. 7-1-504 & house of Mrs. Lakshmamma, East: House of Mr. K.Malliah, West: House of Mrs. Ranjit Bai.

Sd/- K.RAJA COPAL REDDY, B.RAMACHANDRA REDDY, Advocates
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park, Hyderaguda, Hyderabad-29, **9866313940, 9000763973.**

సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లోని దుర్గాబాయ్ దేశముఖ్ మహిళా సభ (డీడీఎంఎస్) లిటరసీ హౌజ్లో వివిధ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫికెట్ కోర్సులైన ఎంఎస్ ఆఫీస్ ఇంటర్నెట్, ట్యాలీ ప్రైమ్, బ్యూటీషియన్ కోర్సులతో పాటు స్పోకెన్ ఇంగ్లిష్ అండ్ కెరీర్ గైడెన్స్, ఫైథాన్, టైలరింగ్,